తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
నల్లగొండ | సూర్యాపేట | యాదాద్రి భువనగిరి
ఆదివారం 7 ఆగస్టు 2022 — 8 పేజీలు







## ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళులు



తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య శ్రీ కొత్తపల్లి ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతి సందర్భంగా శనివారం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఇంటింటా తిరంగా జెండా ఎగరాలి

-భారత వజ్రోత్సవాల ప్రాశస్త్యాన్ని నేటి తరానికి వివరించాలి
-స్వాతంత్ర్య ఉద్యమస్ఫూర్తి ఎలుగెత్తి చాటాలి
-సమరయోధుల త్యాగాల చరిత్ర వర్తమానానికి అందించాలి
-అహింసాయుత పోరాటమే ఎంతో కఠినమైనది
-అటువంటి కష్టసాధ్యమైన పోరాటం తోటే విజయ తీరాలకు చేర్చింది
-గాంధీ చరిత్రను వర్తమానానికి వివరించాలి
-1947కు పూర్వం, ప్రస్తుతం ఉన్న పరిస్థితులపై యువతలో అవగాహన పెంపొందించాలి
-విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి



**నల్లగొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త:**

నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాల స్వతంత్ర భారత వజ్రోత్సకమిటీ సన్నాహక సమావేశం నిర్వహించారు. వజ్రోత్రవ వేడుకల షెడ్యూల్ ప్రకటించిన మంత్రి జగదీష్‌రెడ్డి ఈనెల 8న మొదలు 21 ముగింపు వరుసగా 13రోజులు స్వాతం త్ర్య ప్రాశస్త్యాన్ని వివరించే కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ప్రభుత్వవిఫ్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, శాసనమండలి సభ్యులు ఎంసి కోటిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్‌లు గుజ్జ దీపికాయుగంధర్‌రావు, ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, ఎన్.భాస్కర్‌రావు, శానంపూడి సైదిరెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్‌లు మందడి సైదిరెడ్డి, పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ, కలెక్టర్‌లు రాహుల్‌శర్మ, ప్రమేలాసత్పతి, సూర్యాపేట జిల్లా జాయింట్ కలెక్టర్ మోహన్‌రావు, ఎస్‌పి రేమా రాజేశ్వరీ, డిసిపి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్వతంత్ర వజ్రోత్సవాల ప్రాశస్త్యాన్ని వర్తమానానికి అందించేందుకు ఉద్యుక్తులు కావాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పిలుపునిచ్చారు. అందుకు గాను ప్రతి ఒక్కరూ స్వతంత్ర వజ్రోత్సవాలలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 8న హైద్రాబాద్‌లో 9 నుండి జిల్లాల వారీగా కార్యక్రమాల రూపకల్పన జరిగిందన్నారు. ఈనెల 9న ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రతి ఇంటికి జాతీయ జెండాను అందిస్తామన్నారు. 10న మహోత్సవం, 11న ఫ్రీడమ్‌రన్, 12 జాతీయ సమైక్యతా రక్షాబంధన్, 13న అన్ని గ్రామపంచాయితీలలో ర్యాలీలు మూడు రంగుల బెలూన్‌ల ఎగరవేత, 14న జానపద కళాకారుల ప్రదర్శనలు, 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, 16న తెలంగాణ రాష్ట్ర సాముహిక ఆలాపనా, 17న రక్తదాన శిభిరాలు, 18న జిల్లా స్థాయిలో ఉద్యోగులకు, యువతకు క్రీడా పోటీలు, 19న వయోవృద్ధులు, అనాధల ఆశ్రమాలలో స్వీట్లు, పండ్లు పంపిణీ, 20న రంగోలి, 21న చివరి రోజున జిల్లా ప్రజాపరిషత్, మండల ప్రజాపరిషత్‌లతో గ్రామపంచాయితీ/యుఎల్‌బిసిలలో ప్రత్యేక సమావేశాల నిర్వహణ ఉంటుందని మంత్రి జగదీష్‌రెడ్డి వెల్లడించారు.

## విఆర్‌ఎల సమస్యలను సత్వరం పరిష్కరించాలి
## బిఎస్‌పి రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్

**చౌటుప్పల్, ఆగస్టు 6 ప్రభాతవార్త**



విఆర్ఎ న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని బిఎస్‌పి రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ అన్నారు. రాష్ట్ర విఆర్‌ఎల జెఎసి పిలుపు మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు విఆర్‌ఎలు చేపట్టిన దీక్షా శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా విఆర్‌ఎల సమస్యలపై ఆయనకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఎల జిల్లా గౌరవ అధ్యక్షులు, విఆర్ఎ సంఘం డివిజన్ అధ్యక్షులు కొమ్ము నరిసంహా, మండల గౌరవ అధ్యక్షులు మారుపాకల కరుణాకర్, అద్యక్షులు కానుగు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పెరుమాండ్ల భిక్షపతి, కార్యదర్శి సుక్క పారి జాత, కోశాధికారి అన్నెబోయిన మమత, డివిజన్ కోశాధికారి చింతల జ్యోతి, ప్రతినిధులు సుగ్రీవులు, జైహింద్, నర్సింహా, కోట య్యా, సాయన్న, బాలరాజు, అంజయ్య, రేణుక, రాధిక, రాజశేఖర్, కల్పన, శ్రీకాంత్ తదితరులున్నారు. కాగా అనంతరం బిఎస్ పి సమీక్షా సమావేశం స్థానిక జయశ్రీ గార్డెన్స్‌లో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

## సాగర్‌ను సందర్శించిన ఇంజనీర్ల బృందం

**నాగార్జునసాగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త:**

అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ శనివారం నాడు ఇంజనీర్ల బృందం నాగార్జునసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సందర్శించారు. 1982-1986 సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీలో సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన వీరు వివిధ రంగాలలో వివిధ శాఖలలో స్థిరపడి 35 సంవత్సరాల తరువాత శనివారం నాగార్జున సాగర్‌లో కలుసుకున్నారు. సాగర్ సందర్శనలో భాగంగా శనివారం నాడు టూరిజం లాంచీలో నాగార్జునకొండ చేరుకుని పురావస్తు మ్యూజియంని సందర్శించారు. చాలా కాలం తరువాత నాగార్జునసాగర్‌లో కలుసుకుని రెండు రోజుల పాటు ఆహ్లాదంగా గడపడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. కాగా ఆదివారం నాడు బుద్ధవనం ప్రాజెక్టును, నాగార్జునసాగర్‌డ్యాంను సందర్శించనున్నారు. వీరితో పాటు సాగర్‌డ్యాం డిఈ పరమేష్, స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆంథోల్ మైసమ్మ హుండీ ఆదాయం రూ.10.14 లక్షలు

**చౌటుప్పల్, ఆగస్టు 6 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలో జాతీయ రహదారిపై వెలసిన శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయ హుండీ గడిచిన 73 రోజులకు గాను రూ.10,14,226ల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి చిట్టేడి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఆలయ ఆవరణలో ఆలయ హుండీ లెక్కింపు దేవాదాయ శాఖ డివిజన్ ఇన్స్‌పెక్టర్ బి.సుమతి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. లెక్కింపులో ఆలయ చైర్మన్ సిద్దిపేట శేఖర్‌రెడ్డి, కమిటీ సభ్యులు మల్కాజిగిరి బాబు, సుంకరి రమేష్, పిల్లి ఎర్రయ్య, ఎపిజివిబి బ్యాంకు మనేజర్ పి.సత్యవాణి, సిబ్బంది సిహెచ్.కృష్ణ, ఉప సర్పంచు మల్కాజిరిగి కృష్ణ, పోలీసు సిబ్బంది దుర్గా శివసాయి, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులున్నారు.

# కేసుల సత్వర పరిష్కారానికి తగిన చర్యలు

**భువనగిరి, ఆగస్టు 06 ప్రభాతవార్త :**

కేసుల సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపిన తగిన ఆజ్ఞలను తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థాన గౌరవ న్యాయమూర్తి సూరెపల్లి నందా పేర్కొన్నారు. మొట్టమొదటి సారిగా భువనగిరి జిల్లా కోర్టును సందర్శించి పలు సూచనలు చేయగా కలెక్టర్ పమేలా సత్పతి, డిసిపి కె.నారాయణరెడ్డిలు కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాటల్లాడుతూ భువనగిరి న్యాయవాధులతో సమావేశమై కేసుల పరిష్కారానికి న్యాయవాధులు పూర్తిగా సహకరించాలని తెలిపి వసతు లలేమి, సిబ్బంది కొరత అంశాలపై చర్యలు తీసుకుంటామని అన్ని కోర్టు భవనాలు మరియు మరమ్మత్తులు నిర్వహిస్తున్నా మొద´టి అదనపు కోర్టు భవనానికై జూనియర్ కళాశాలలోని వసతి భవనానికి జరుగుతున్న మరమ్మత్తులను పరిశీలించారు. యాదాద్రి జిల్లా వ్యాప్తంగా న్యాయసేవ సమితిలో న్యాయసేవలు అందిస్తున్న న్యాయ సహాయ న్యాయవాధులు మరియు యాదాద్రి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటి, ఫార లీగర్ వాలెంటర్లతో సమావేశమై న్యాయసేవలు అందిస్తున్న అంశాలపై సమీక్ష నిర్వహించి న్యాయ సహాయం కోరేవారు పూర్తి నిస్సహాయతతో న్యాయసేవ సంస్థలను ఆశ్రయిస్తారని వారికి సరైన బరోసా కలి ్పంచి గతు న్యాయ సహాయం చేయడంలో పూర్తి బాధ్యతతో అంకి తభావంతో సేవలు అంది ంచాలని అప్పుడే న్యాయసేవ అధికార చట్టం ఏర్పాటు ఫలవ ంతం అవుతుందని న్యాయవాద వృత్తిలో ఎంతోమందికి న్యాయ సహాయాన్ని అందిం చారని న్యాయ సేవా సంస్థకు సేవలు అం దిం చడం దైవసేవ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బాలబాస్కర్‌రావు, న్యాయవాధుల సంఘం అధ ్యక్షులు బొబ్బల కేశవరెడ్డి, కార్యదర్శి రాంరెడ్డి, జయశ్రీ, డిసిపిఓ సైదులు పాల్గొన్నారు.



## జయశంకర్‌సార్ జయంతి వేడుకలు



నివాళ్ళర్పిస్తున్న ప్రిన్స్‌పాల్ భాస్కర్‌రావు

**రామన్నపేట, ఆగస్టు6 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీహిందూ జూనియర్, డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 1-2 ఆద్వర్యంలో శనివారం తెలంగాణ జాతిపిత కొత్తపల్లి జయశంకర్‌సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కళాశాల ప్రిన్స్‌పాల్ పనకంటి భాస్కర్‌రావు పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 దశాబ్దాల ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కలను నిజం చేసేవరకు విశేష కృషి చేసారని, స్వరాష్ట ఆవశ్యకతను తెలంగాణ ప్రాంత ప్రజలకు వివరిస్తూ వారిలో చైతన్యం కలిగించిన మహనీయడు జయశంకర్‌సారని కొనియాడారు. ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని తెలంగాణను దేశంలో అన్ని రాష్ట్రాల కంటే అన్ని రంగాలలో ముందుండేలా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్‌లు దేవేందర్‌రావు, బండారు శ్రీదేవి, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపిటీసి అర్జున్‌గౌడ్ వర్ధంతి



పూలమాల వేస్తున్న నాయకులు

**రామన్నపేట, ఆగస్టు6 ప్రభాతవార్త**

సి.పి.ఐ పార్టీ చెందిన మాజీ ఎం.పి.టీ.సి ఎర్ర అర్జున్‌గౌడ్ వర్ధంతిని శనివారం మండలంలోని కొమ్మాయిగూడెంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పార్టీ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహా, మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్‌గౌడ్‌లు పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్జున్ పార్టీకి, అనుబంధ సంఘాలలో అనేక సేవలందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాపురం వెంకటయ్యా, భగవంత, కూనూరు లక్ష్మీనర్సింహా, శివరాత్రి సమ్మయ్యా, ఎర్ర భిక్షపతి, పల్లె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల బాలికలకు పోషకాహార ఆరోగ్య కిట్ల పంపిణీ



పోషకాహార ఆరోగ్య కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

**హాలియా, ప్రభాతవార్త. అగస్టు 6ః**

అనుముల మండల ఎంపీడీవో కార్యాలయంలో 11-14 సంవత్సరాల దివ్యాంగుల కిశోర బాలికలకు పోషకాహార అరోగ్య కిట్లను ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి శనివారం పంపిణీ చేశారు. అదే విధంగా ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు పరిధిలోని హాలి యా-1, హాలియా-3 అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్యా, కమీషర్ వీరారెడ్డి, ఎంపీపీ సుమతిపురుషోత్తం, ఎంపీడీవో లక్ష్మి, తహసీల్దార్ మంగ, మాలే అరుణ, సీడీపీవో పద్మావతి, ఏసీడీపీవో సువర్ణ, సూపర్‌వైజర్ రజిని, యాదమ్మ, అంగన్‌వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ సేవలు చిరస్మరణీయంః ఎమ్మెల్సీ కోటిరెడ్డి



జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కోటిరెడ్డి, తదితరులు

**హాలియా, ప్రభాతవార్త. అగస్టు 6ః**

తెలంగాణ ఉద్యమ సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. అనుముల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ఎంపీపీ సుమతి పురుషోత్తం అధ్వర్యంలో నిర్వహించిన జయశంకర్ జయంతి కార్యక్రమానికి హాజరై అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పంచారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏగర్పటు కోసం అలుపెరగని పోరాటం చేసి తెలంగాణ భావజాల వ్యాప్తికి ఎనలేని కృసి చేసిన వ్యక్తి జయశంకర్ అని కొనియాడారు. కార్యకమ్రంలో జిల్లా జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీడీవో గోళ్ల లక్ష్మి, సీడీపీవో పద్మావతి, ఎంపీటీగసీల ఫోరం అధ్యక్షుడు రావుల రాంబాబుయాదవ్, వైస్ ఎంపీపీ మాలే అరుణ, కొండ రమేస్, అవుల ఎల్లమ్మ, షేక్ మున్నా, వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కేతావంత్ చంద్రకళకిరణ్, చింతకాయల పద్మావెంకటేశ్వర్లు, సంధ్యారాము, వెంకట్‌రెడ్డి, బిళ్లకంటి లక్ష్మమ్మశ్రీను, కూరాకుల రామయ్యా, రాములుగౌడ్, నారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకటమ్మ, గోనే నరేందర్‌రావు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలోః** హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాల్ వైస్‌చైర్మన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య అధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపాల్ కమీషనర్ వీరారెడ్డి, వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, ఫ్లోర్ లీడర్లు చింతల చంద్రారెడ్డి, వర్ర వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు దేపావత్ ప్రసాద్‌నాయక్, అన్నెపాక శ్రీనివాస్, సమీన అన్వరుద్దీన్, మున్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టీయు సభ్యత్వ నమోదు కార్యక్రమం



సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**హాలియా, ప్రభాతవార్త. అగస్టు 6ః**

హాలియా మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఅర్‌టీయు టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు అద్దంకి సునీల్‌కుమార్ అధ్యక్షతన శనివారం జిల్లా అధ్యక్షుడుడు సుంకిర బిక్షంగౌడ్ మండలంలోని ఉపాధ్యాయులకు సభ్యత్వాన్ని అందజేసి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఅర్‌టీయు ఎల్లప్పుడు ముందు ఉంటుందన్నారు. గొప్ప పీఅర్సీని ఇప్పించడంలో పీఅర్‌టీయు పెద్దన్న పాత్ర పోషించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డి, మంచికంటి మధు, రవీందర్‌రెడ్డి, జానారెడ్డి, చింతల వెంకటేశ్వర్లు, కొల్లు శ్రీనివాస్‌రెడ్డి, నెమలి వెంకట్‌రెడ్డి, గుండా కృష్ణమూర్తి, ఫణికుమార్, భాస్కర్‌గౌడ్, చిలకల శ్రీనివాస్, పోలే వెంకటయ్యా, అరవింద్, లోక్యానాద్, రాములు, రామకృష్ణచంద్రయ్యా, అంజన్న, నర్సింహారెడ్డి, నాగేశ్వర్, ఫిరోజ్, విజయ్‌పాల్‌రెడ్డి, మాధవి, రజిత, సులోచన, సూర్యకళ, స్వర్ణలత, మహేశ్వరీ, రమాదేవి, సౌమ్య, సునీత, వరలక్ష్మి, మాధవి, పద్మావతి, అస్మా, గిరిజ, జ్యోతిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

**పెద్దఅడిశర్లపల్లి,ఆగష్టు06,ప్రభాతవార్త:**

మండలంలోని అన్ని ప్రభుత్వం కార్యలయంలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను శనివారం నాడు ప్రజాప్రతినిధులు,అధికారులు,ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు అర్పించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతి కార్యలయంలో స్థానిక సర్పంచ్ గోర్ల సైదమ్మశ్రీనివాస్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు.ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ వైస్ చైర్మన్ శిరసువాడ శ్రీను,బీసీసెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి మహేందర్,పంచాయతీ కార్యదర్శి మహేందర్, జానురెడ్డి, సైదులు గౌడ్,రామచెంద్రం,వెంకటేష్,సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పని చేయాలిః ఎమ్మెల్సీ కోటిరెడ్డి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

**హాలియా, ప్రభాతవార్త. అగస్టు 6ః**

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి పరిష్కరించాలని ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. శనివారం ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం అధ్యక్షతన నిర్వహించిన అనుముల మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సర్పంచ్‌లు అధికారులు దృష్టికి తెచ్చినప్పుడు వెంటనే పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభత్వుం అందిస్తున్న పథకాలను ప్రజలకు చేరువయ్యేలాగా కృషి చేయాలని కోరారు. ఈసందర్భంగా పలువురు సర్పంచ్‌లు విద్యుత్ లైజ్ లైన్లపై సభా దృష్టికి తీసుకువచ్చి వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రతి 3 నెలలకు ఒకసారి జరనిగే జనరల్‌బాడీ సమావేశంలో గతంలో సూచించిన సమస్యలను పరిష్కరించే విధంగా ఉండాలన్నారు. అనంతరం ఎమ్మెల్సీ కోటిరెడ్డిని ఎంపీపీ, ఎంపీడీవో, జెడ్‌పీ వైస్ చైర్మన్ తదితరులు సన్మానించారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, వైస్ ఎంపీపీ అరుణసత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రావుల రాంబాబుయాదవ్, తహసీల్దార్ మంగా, ఎంపీడీవో గోళ్ల లక్ష్మి, సర్పంచ్‌లు వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రాములుగౌడ్, నారాయణరెడ్డి, గోనే నరేందర్‌రావు, వెంకట్‌రెడ్డి, బీళ్లకంటి లక్ష్ము, చింతకాయల పద్మ, వివిధ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హాలియాలో సాంబశివుడి 55వ జయంతి



హాలియాలో సాంబశివుడు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

**హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 6ః**

మావోయిస్టు పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి, టీఅర్ఎస్ పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు సాంబశివుడు 55వ జయంతి కార్యక్రమాన్ని హాలియాలోని అమరవీరుల స్థూపం వద్ద టీఅర్ఎస్‌వీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సాంబశివుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం టీఅర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చల్లా కోటేష్ మాట్లాడుతూ సాంబశివుడు తన జీవితాంతం పేద ప్రజల హక్కుల సాధన కోసం పోరాటం చేసిన యోధుడని అన్నారు. కార్యక్రమంలో ఎక్కలూరి వెంకట్‌రెడ్డి, పంగా లక్ష్మణ్‌యాదవ్, కుంటిగొర్ల లింగయ్యా, జానపాటి కోటేష్, చల్లా మురళి, జానీబాబా, చింతల నాగరాజు, పగిడిమర్రి కృష్ణ, సందీప్, రాజు, ప్రవీణ్, శ్రీను, ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ సేవలు చిరస్మరణీయం

**తిరుమలగిరి సాగర్, అగస్టు 05, ప్రభాతవార్తః**

తెలంగాణ తొలి మలిదశ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమకారుడు జయశంకర్‌సార్ సేవలు చిరస్మరణీయమని సర్పంచ్ శ్రవణ్ కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం తిరుమలగిరి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ అవరణలో జాతిపిత జయశంకర్‌సార్ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాటాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అయన సూచించిన సలహాల ప్రకారమే ఉద్యమాన్ని ఉధృతం చేశారని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం తన జీవితాంతం పోరాటం చేశారన్నారు. 1969 నుంచి తన రచనల ద్వారా తెలంగాణ ప్రజానీకం మేల్కొనడాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లవాయి అంజయ్యా, పంచాయతీ కార్యదర్శి బుర్రి శ్రీను, లక్ష్మారెడ్డి, వార్డు మెంబర్లు మూగల మల్లయ్యా, శాగం ప్రమీల, ఎస్ఎంసీ చైర్మన్ ఇరిగగి నాగయ్యా, కటికర్ల మల్లయ్యా, ఖకెనబోయిన రవిశంకర్, నల్లబోతు వెంకటేశ్వర్లు, కుప్పాల అంజిరెడ్డి, బత్తుల శ్రీను, చింతమళ్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్‌సార్ సేవలు చిరస్మరణీయం

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 06 ప్రభాతవార్త



తెలంగాణ కోసం ప్రొఫెసర్ జయశంకర్‌సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నా రు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జయశంకర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ ఉ మ్మడి పాలనలో నాడు తెలంగాణలో జరిగిన నష్టాలను, కష్టాలను వివరిస్తూ తెలంగాణ స్వరా ష్ట్ర ఆకాంక్షలను, ప్ర జలలో ఉద్యమ భావజాలాన్ని రగిలించిన గొప్ప వ్యక్తి జయశంకర్‌సార్ అ నా న్నరు. ఆయన స్ఫూర్తితో ఉద ్యమాన్ని కొ నసాగించి మొక్కవోని దీక్షతో స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. జయశంకర్‌సార్ ఆశయ సాధన కోసం ప్రతి ఒ క్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణపార్టీ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాధరెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, దొంతిరెడ్డి పద్మ, జక్కుల శంభయ్య, గుండా ఫణికుమారి. ములకలపల్లి రాంగోపి, దీప, స్వప్న, రవీందర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

**మండల పరిషత్ కార్యాలయంలో..**

స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ఎంపిపి గూడెపు శ్రీనివాస్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయశంకర్‌సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక ్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కడియం వెంకటరెడ్డి, ఎంపిటిసి గోపిరెడ్డి, ఎంపిడివో శాంతకుమారి, సూప రిండెంట్ నర్సిరెడ్డి, ఎంపివో మౌలానా, ఏపివో శైలజ, భాస్కర్, గోపి, సాయి, దుర్గయ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**తిరుమలగిరిలో.....**

తిరుమలగిరి మండల టిఆర్‌ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతి వేడుకలను పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జయశంకర్‌సార్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక ్కరు కృషి చేయాలన్నారు. ఈ కార ్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు ఎస్.రఘునందన్‌రెడ్డి, మున్సిపాల్టీ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్, పిఏసిఎస్ చైర్మన్ పాలవు చంద్రశేఖర్, చాగంటి రాములు, నరోత్తమరెడ్డి, కొమ్మినేని సతీష్, కందుకూరి ప్రవీణ్, వై.రవీందర్, అడ్డబొట్టు చారి తదితరులు పాల్గొన్నారు.

**ఎంపిడివో ఆఫీస్‌లో ..**

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ని వాళులర్పించారు. ఈ కార్య క్రమంలో జడ్‌పిటిసి దూపటి అంజలి, ఎంపిడివో ఉమేష్‌చారి, ఎంపివో మారయ్య, జూనియర్ అసిస్టెంట్ శిల్పిక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**తహసిల్దార్ కార్యాలయంలో ..**

తహసిల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ రమణారెడ్డి జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార ్యక్రమంలో రవికాంత్, ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

**నేరేడుచర్లటౌన్‌లో...**

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నిక ఏదైనా టిఆర్‌ఎస్ పార్టీదే విజయమని హుజూర్‌నగర్ శాసనసభ్యుడు శానంపూడి సైదిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆ యన శనివారం నేరేడుచర్ల పట్టణ టిఆర్‌ఎస్‌పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు చైతన్యవంతులని ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లా లో జరిగిన ఉప ఎన్నికలలో హుజూర్‌నగర్, నాగార్జునసాగర్ నియోజక వ ర్గాలలో టిఆర్‌ఎస్‌పార్టీ విజయం సాధిం చిందని, జరగబోయే మునుగోడు ఉప ఎన్నికలలో కూడా టిఆర్‌ఎస్‌పార్టీ విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర ్మన్ చల్లా శ్రీలతారె డ్డి, గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార ్కండేయ, సోమప ్ప ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ శ్రీని వాసరావు, కౌన్సిలర్లు తాళ్లూరి సాయి, సయ్యద్‌బాషా, టిఆర్‌ఎస్ పట ్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెదసైదు లు, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, టిఆర్‌ఎస్ పార్టీ నాయకులు నాగండ్ల శ్రీధర్, ఇంజమూరి రాములు, సులువ యాదగిరి, ఇంజమూరి మల్లయ్య, కొమ్మరాజు నరేష్, కరణం నర్సయ్య, రూపాని ఉ దయ్, ఇంజమూరి రాజేష్, గంట సైదులు, పోకబత్తిని రాజేష్, ఇంజం నా రాయణ, శ్రీకాంత్, గిరి తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌రూరల్ లో...**

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో గ్రామ సర్పంచ్ షేక్ సలీమారంజాన్ ఆ ధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సా ర్ 82వ జయంతి సందర్భంగా ఆయన చి త్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉ ప సర ్పంచ్ శీలం ఆదెమ్మ, ఆర్‌ఐ సుప్రజ, కార్యదర్శి కొండా ఉపేందర్, షేక్ అలీ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాంబశివుడి జయంతి

తిరుమలగిరి ఆగస్టు 06 ప్రభాతవార్త

మావోయిస్ట్, మాజీ అగ్రనేత, టిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు సాంబశివుడి 55వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాంబశివుడు రాములన్న అ భిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారీ పరమేష్ ఆధ్వర్యంలో తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలో తెలంగాణ చౌరస్తాలో శనివారం ఈ కార ్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంబశివుడు పేద ప్ర జల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారని చెప్పారు. ఈ కార ్యక్రమంలో కౌన్సిలర్ హనుమంతుయాదవ్, ప్రియలత రాముగౌడ్, కొత్తగట్టు మల్లయ ్య, యాదవ సంఘం అధ్యక్షులు పి.వెంకన్న, కడెంమల్లయ ్య, లింగయ ్య, ఎర్రగొల్ల లింగన్న, టి.యాదగిరి, నర్సింహ, వె ంకన్న, రాజన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పొలంలో రైతు కూలీలతో ఎమ్మెల్యే

హుజూర్‌నగర్‌రూరల్ ఆగస్టు 06 ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అ న్ని రంగాలలో అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందని ఎమె ్మల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం అమరవరం గ్రామంలో రైతు పొలంలో వరాలపై నడుచుకుంటూ కూలీలను పలకరించి కూలీలతో కలిసి వరినాట్లు వేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని గ్రామా లలో కృష్ణమ్మ నీటితో తొలకరి నాట్లు వేయడం జరుగుతుందని, రై తులందరు పండగలా వరినాట్లు వేసుకొని సంబరాలు జరుపుకుంటున్నారని అన్నారు. రైతులందరు పాడి పంటలతో ఆనందోత్సాహాలతో ఉండాలని కోరారు. ముఖ్యమ ంత్రి కెసిఆర్ తెలంగాణ రైతాంగానికి అన్ని విధాలా అండగా ఉంటూ, 24 గంటల కరెంటు, రైతుబీమా,రైతుబంధు అనేక అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ కా ర్యక్రమంలో ప్రజాప్రతినిధులు, టి ఆర్‌ఎస్ నాయకులు, అభిమానులు త ది తరులు పాల్గొన్నారు.

## జవాన్లకు రాఖీలు పంపిన వశిష్ట స్కూల్ విద్యార్థులు

తిరుమలగిరి ఆగస్టు 06 ప్రభాతవార్త

తిరుమలగిరి మున్సిపాల్టీకేం ద్రంలోని వశిష్ట టెక్నో స్కూల్ విద్యార్థులు బోర్డర్‌లో ఉండే జవాన్లకు 100 మందికి తపాలా కార్యాలయం ద్వారా రాఖీలు పంపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పల్లా సృజన్‌రెడ్డి మా ట్లాడుతూ జవాన్లకు రాఖీలు పంపడం వలన విద్యా ర్థులకు దేశం పట్ల భక్తి పెరుగుతుందని ఆయన చెప్పారు. వి ద్యార్థులు సామాజిక స్పృహ, దేశభక్తిని అలవర్చుకోవడానికి పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జ్యోతిరెడ్డి, విజయ, తపాలా ఎస్‌పిఎం జా నయ్య, బిపిఎం చైతన్య, ఏబిపిఎం పాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు త దితరులునా న్నరు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి ఆగష్ట్ 06 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి నిత్యకళ్యాణం కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగా యి. కళా ్యణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాలనుండి భక్తులు పెద్దసంఖ్యలో హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించి స్వామివారి కళ్యాణంను తిలకించి త ిరించారు. అర్చకులు స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంత రం తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మ కర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, వి జయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, అర్ చకులు, భక్తులు పాల్గొన్నారు.

## చేనేత సెల్ జిల్లా కన్వీనర్‌గా ముసునూరి యాదగిరి

భూదాన్ పోచంపల్లి రూరల్, ఆగస్టు 6, ప్రభాతవార్త:

యాదాద్రి బువనగిరి జిల్లా బిజెపి చేనేత సెల్ కన్వీనర్‌గా ముసునూరి యాదగిరిని నియమిస్తున్నట్టు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పివి శ్యామసుందర్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత వృత్తి అభివృద్ధి, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. తన నియామకం కోసం కృషి చేసిన బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు పివి శ్యాం సుందర్ రావు, రాష్ట్ర నాయకులు కర్నాటి ధనంజయ, జిల్లా కార్యదర్శి చింతల రామకృష్ణ తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలి పారు. చేనేత సెల్ జిల్లా కన్వీనర్‌గా ముసునూరి యాదగిరి నియామకం పట్ల బిజెపి మండల, పట్టణ అధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి, దొర్నాల సత్యం, పార్టీ శ్రేణులు అభినందనలు తెలిపారు.

## 84 మందికి కుటుంబ నియంత్రణ శాస్త్రస చికిత్సలు

తుంగతుర్తి, ఆగస్టు 06, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం కుటుంబ నియంత్రణ శాస్త్ర చికిత్సలు నిర్వహించారు. ప్రత్యేక శాస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ జోయల్ సునీల్ కుమార్ కుమార్ ఆధ్వర్యంలో 84 మంది మహిళలకు కుట్టు, కోతలేని డీపీఎల్ కుటుంబ నియంత్రణ శాస్త్ర చికిత్స చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కుటుంబ నియంత్రణ పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ జయ శ్యాంసుందర్, డాక్టర్లు మమత, నాగునాయక్, వీరయ్య, గ్రామాల ఏ ఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కుర్రారం చెరువు అలుగుకు బుంగ, కిందికి వృధాగా పోతున్న నీరు

యాదగిరిగుట్ట, ఆగస్టు 6, ప్రభాతవార్త:



ఆలేరు నియోజకవర్గంలోనే పెద్ద చెరువు అయిన కుర్రారం చెరువు అలుగు కు శనివారం బుంగపడడంతో కొంతమేరకు అలుగు కూలిపోవడంతో చెరువులో నీరు కిందకు వృధాగా పోతుండగా సర్పంచి, రైతులు చేసిన ప్రయత్నాలు వి ఫలమయ్యాయి. ఇటీవల కురిసిన వానలతో చెరువు నిం డడంతో అలుగు పోసే సమయంలో అలుగు వద్ద బుంగపడటంతో నీరు కిందకు ప్రవహిస్తూ 130 మీటర్ల గల అలుగులో సుమారు 15 మీటర్ల కూలిపోవడంతో చెరువులోని నీరు పూర్తిగా కిందకుపోయి ఖాళీ అయ్యే పరిస్థితి నెలకొంది. ఈ విషయం తెలిసిన సర్పంచ్ గ్రామస్తులు రైతులు బుంగను పూడ్చే ప్రయత్నం చేశారు ఐబీ అధికారులు చూసి ఏమీ చే యలేమంటూ చేతులెత్తేశారు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి చెరువు వద్దకు వచ్చి పరిస్థితిని పరిశీలించి క్రింది భాగంలో ఉన్న వారి పల్లి నమిల వెంకటపురం కుర్రారం గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని వాగులు ఎవరు దాటవద్దని తెలిపారు. పరిస్థితి చూస్తే చెరువులోని నీరు పూర్తిగా ఖాళీ కానున్నట్లు రైతులు తెలుపుతున్నారు. 12 సంవత్సరాల క్రితం చెరువు కట్ట తెగిపోగా భారీ నష్టం జరగడంతో పాటు కోటి రూపాయలకు పైగా నిధులు వెచ్చించి క ట్ట పునర్నిర్మానం చేపట్టి అప్పటికి ఎలాంటి ప్రయోజనం లేకుండా పో యిందని రైతు కొండల్ రెడ్డి విమర్శించారు.

## ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది

నాగారం, ఆగస్టు 6, ప్రభాతవార్త:

పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండదండగా ఉంటుందని నాగారం మండల టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లట్లపల్లి ఉప్పలయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని పనిగిరి గ్రామానికి చెం దిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తిగుళ్ల వెంకన్న తండ్రి తిగుళ్ల రామస్వామి (63) అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని సం దర్శించి భౌతికయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి జిల్లా కో ఆర్డినేటర్ కలెట్లపల్లిశోభన్ బాబు, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చి లుకూరి చిరంజీవి, ఎంపీటీసీ శోభా రాజు ,టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మహేష్, సీనియర్ నాయకులు లాజర్ , శ్రీనివాస్ ,యాదగిరి, తిగుళ్ల శ్రీవాస్ ,మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ నియోజకవర్గం నుండి బీఎస్పీలో 100 మంది చేరిక

దేవరకొండ, ఆగస్టు 06, ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లా చౌటుప్పల్‌లో శనివారం జరిగిన బహుజన సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జి రామావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో దేవరకొండ ప్రాంతానికి చెందిన సుమారు 100 మంది బహుజన సమాజ్ పార్టీలో చేరారు. వారికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కండువా కప్పి బహుజన సమాజ్ పార్టీలోకి ఆహ్వానించారు. బోయపల్లి జనార్దన్ గౌడ్, కేతావత్ రాజు కుమార్ నాయక్, నాగార్జున, యాదగిరి చారి, కూరకూల వెంకట్, ఆదాస్, మురళి, జిల్లా ఎల్లయ్య, కూర రాజు, కూర రమేష్, గడ్డం సురేష్, కృష్ణ, అనిల్, చంటి, కే తావత్ అరవింద్, శేఖర్ తదితరులు బహుజన సమాజ్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో బీఎస్పీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఎర్ర కృష్ణ జాంబవ్, మురళి కృష్ణ, ధర్మపురం శ్రీనివాస్, ఎర్ర యాదయ్య, శ్రీకాంత్, తరుణ్ తదితరులు పా ల్గొన్నారు.

## ఇన్ఫోసిస్ టెక్నాలజీస్ క్యాంపస్ సందర్శించిన ఆలేరు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

ఆలేరు టౌన్, ఆగస్టు 06, ప్రభాతవార్త:

ప్రపంచంలోనే అతి పెద్దదైన ఐటి క్యాంపస్ సికింద్రాబాద్, పోచారంలోని ఇన్ఫోసిస్ టెక్నాలజీస్ ఇన్నోవేషన్ మరియు రీసెర్చ్, డెవలప్మెంట్ క్యాంపస్‌ను దూడల వెంకటేష్ ఆధ్యర్యంలో ఆలేరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన 20 మంది విద్యార్థులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ, తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో ఇన్ఫోసిస్ స హకారంతో జిల్లా కలెక్టర్ సూచన మేరకు పర్యటన కొనసాగింది అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద ఎగి కంపెనీ అయిన ఇన్ఫోసిస్ టెక్నాలజీస్ క్యాంపస్‌లో ఇన్నోవేషన్‌లు, రీసెర్చ్‌లు ఎలా చేస్తారో ఇన్ఫోసిస్ ప్రతినిధులు విద్యార్థులకు తెలియజేశారు. క్యాంపస్ పనితీరు, సోలార్ ప్లాంట్, ఇన్నోవేషన్ లైబ్రరీ తదితరాలను విద్యార్థులు చూసి, వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫోసిస్ ప్రతినిధి నివాస్, తెలంగాణ ఇ న్నోవేషన్ సెల్ ప్రతినిధి సంయుక్త జిల్లా సెక్టోరల్ అధికారి జోసెఫ్, జిల్లా సైన్స్ అధికారి భరణి కుమార్, మండల విద్యాధికారి బచ్చు లక్ష్మి నారాయణ , బాలమణి, ప్రభ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మండల సర్వసభ్య సమావేశం

అనంతగిరి, ఆగస్టు 6 ప్రభాతవార్త

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం రసాభాసగా ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో అనంతగిరి, కిష్టాపురం గ్రామాల సర్పంచ్‌లు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. నిరసనల మధ్య వివిధ ప్రభుత్వ శాఖల నుండి ప్రభుత ్వ అధికారులు మండల వ్యాప్తంగా ఆయా శాఖల పనితీరును సర్వసభ్య సమావేశంలో ఉంచారు. గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిష్కారం కావడం లేదని గ్రామ సర్పంచ్‌లు ప్రభుత్వ అధికారులను గట్టిగా నిలదీశారు. మైనింగ్ పేరుతో ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తుంటే మండలంలోని రెవిన్యూ శాఖ చోద్యం చూస్తుందని ప్రజాప్రతినిధులు విమర్శించారు. మల్టీపర్పస్ వర్కర్ల పనిగంటలు పెరిగినప్పటికీ అన్ని పనులకు వారినే వాడడం వలన గ్రామంలో పారిశుద్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఎంపిడివో, ఎంపిపి మండల పరిషత్ నిధులను తమ ఇష్టానుసారంగా కేటాయించి కొన్ని గ్రామాల అభివృద్ధికే తోడ్పడుతున్నారని విమర్శించారు. మండల పరిషత్ నిధులను ఎంపిటిసిలకే కాకుండా సర్పంచ్‌లకు కూడా కేటాయించి గ్రామాలభివృద్ధికి తోడ్పడాలన్నారు. మండలానికి కేటాయించిన ఎస్సీ, బిసి గురుకుల పాఠశాలలకు స్థలం కేటాయించకపోవడం వలన వేరే మండలాల్లో నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ స్థలం కేటాయించి గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రా సుధారాణి, జడ్పీటీసి కొణతం ఉమ, వైస్ ఎంపిపి రమా, ఎంపిడివో శ్రీనివాసరావు, తహసీల్దార్ సంతోష్ కిరణ్, ఎంపీవో నాగేశ ్వరరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు సభ్యత్వ నమోదు

పెద్దవూర, ఆగస్టు 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం పిఆర్‌టియు సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు భిక్షంగౌడ్, ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డిలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల, విద్యా రంగ సమస్యల పరిష్కారంలో పిఆర్‌టియు నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు డివిఎస్ ఫణి, మేకల జానారెడ్డి, బాసిరెడ్డి రవీందర్‌రెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరారెడ్డి, దుర్గాప్రసాద్, గెజిటెడ్ హెడ్మాస్టర్ శ్రీనివాస్, పాపిరెడ్డి, సక్రు, వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీప్రభ, దేవేందర్, జానారెడ్డి, బాలాజి, షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## బీరయ్య మృతికి నాయకుల సంతాపం

మునుగోడు, ఆగస్టు 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ మండల నాయకులు బండారు మల్లేశం తండ్రి బీరయ్య మృతి చెందడంతో శనివారం భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్, నారబోయిన రవి ముదిరాజ్‌లు సంతాపం తెలిపారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా టిజెఎసి జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ తోట నర్సింహచారి మాతృమూర్తి రామనర్సమ్మ మండల కేంద్రంలోని సాయితేజ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అకాల మృతి చెందడంతో నర్సింహచారిని కలిసి పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమాల్లో చౌటుప్పల్ మాజీ జడ్పీటీసి పెద్దిటి బుచ్చిరెడ్డి, వైస్ ఎంపిపి అనంత వీణ స్వామిగౌడ్, నారబోయిన సుధాకర్, శిర్గమళ్ల కిషోర్, జంగిలి నాగరాజు, కట్కూరి శంకర్, జెట్టి గణేష్, వనం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి నూతన సిఐగా విఠల్‌రెడ్డి

మర్రిగూడ, ఆగస్టు 6 ప్రభాతవార్త

నాంపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విఠల్‌రెడ్డి భాద్యతలను స్వీకరించనున్నారు. ఇక్కడ పనిచేసు ్తన్న శంకర్‌రెడ్డిని నల్లగొండ హెడ్‌క్వార్టర్‌కు అటాచ్‌మెంట్ చేశారు. శంకర్‌రెడ్డి సిఐగా పదవీ భాద్యతలు చేపట్టినప్పటి నుండి తరుచూ ఆరోపణలకు గురి కావడంతో అధికార పార్టీకి చెందిన నియోజకవర్గ నాయకుల ఒత్తిడితో ఇ క్కడి నుండి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సూర్యాపేట రూరల్ సిఐగా పనిచేస్తున్న విఠల్‌రెడ్డి పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాంపల్లి సిఐగా భాద్యతలను స్వీకరిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## సర్ధార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

మర్రిగూడ, ఆగస్టు 6 ప్రభాతవార్త

నేడు ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే సర్ధార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను విజయవంతం చేయాలని టిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ మండల గౌడ సంఘం నాయకులకు పిలుపునిచ్చారు. హైద్రాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించే ఈ కార్యక్రమానికి గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## అద్దంకి దయాకర్ దిష్టిబొమ్మ దగ్ధం

శాలిగౌరారం, ఆగస్టు 6 ప్రభాతవార్త

భువనగిరి పార్లమెంట్ సభ్యులు, టిపిసిసి స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డిని చండూరు కాంగ్రెస్ సభలో అద్దంకి దయాకర్ తీవ్ర స్థాయిలో విమర్శించడాన్ని నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలో దయాకర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు, కోమటిరెడ్డి అభిమానులు దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.

## ఔన్నత్యాన్ని చాటుకున్న చైర్మన్ బాలం నర్సింహ

మర్రిగూడ, ఆగస్టు 6 ప్రభాతవార్త

ఓ పేద రైతు భూమి అనూహ్యంగా తన ఖాతాలోకి జమ కావడంతో తిరిగి ఎలాంటి లాభాపేక్ష ఆశించకుండా రిజిస్ట్రేషన్ చేసిన ఘనత శివన్నగూడ రైతు సహకార సేవా సంఘం చైర్మన్ బాలం నర్సింహకు దక్కింది. అంతంపేట గ్రామానికి చెందిన నేరటి నగేష్ సర్వే నెంబర్ 11 నుండి 4 కుంటల భూమి రెవిన్యూ అధికారుల సర్వేలో భాగంగా సోమరాజుగూడకు చెందిన చైర్మన్ ఖాతాలోకి జమ అయింది. భాదితుడు చైర్మన్‌కు తెలపగా ఎలాంటి లాభాపేక్ష లేకుండా మర్రిగూడ తహసీల్దార్ కార్యాలయంలో తిరిగి అతని భూమిని రిజిస్ట్రేషన్‌ను వెంటనే చేయించి తన ఔన్నత్యాన్ని చాటుకున్నాడు.

## బూత్ స్థాయి అధికారులకు అవగాహన

కనగల్, ఆగస్టు 6 ప్రభాతవార్త

స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లకు నూతనంగా జారీ చేసిన ఫారం 6, 7, 8లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఫారం 6బి ద్వారా ఆధార్ కార్డు సంఖ్యను ఓటర్ కార్డుకు జత చేయడం, ఫారం 6 ద్వారా నూతనంగా 18 సంవత్సరాలు నిండిన ఓటర్ల నమోదు చేయడం, ఫారం 7 ద్వారా చనిపోయిన, గ్రామంలో నివాసంలో లేనటువంటి ఓటర్లను తొలగించడం, ఫారం 8 ద్వారా చిరునామా సవరణ, ప్రస్తుత ఓటర్ల జాబితాలో వివరాల సవరణ, సవరణలు లేకుండా నూతనంగా ఓటర్ కార్డు పొందుట, అంగ వైకల్యం, ఉన్నవారు తమ వైకల్యం నమోదు చేయుట తదితర వివరాల సవరణ చేసుకోవచ్చని తహసీల్దార్ అవగాహన కల్పించారు.

## 11న జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

కనగల్, ఆగస్టు 6 ప్రభాతవార్త

ఈ నెల 11న మండల తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి తెలిపారు. శనివారం మండల పరిధిలోని బొడమట్‌పల్లి, బోయినపల్లి గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యంలో సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా రాష్ట్రంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని, 57 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్లు మంజూరు చేయలేదని నిరసిస్తూ తహసీల్దార్ కార్యాలయంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామం నుండి పెన్షన్, రేషన్ కార్డులు లేని ప్రతి ఒక్కరూ ఈ ధర్నాలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కందుల సైదులు, సిపిఎం మండల కమిటీ సభ్యులు కానుగు లింగస్వామి, ఎండి అక్రమ్ సుల్తానా, భద్రమ్మ, లింగయ్య, రాములు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చెరువులకు జల కళ

కట్టంగూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త

కట్టంగూర్ మండలం యరసాని గూడెం గ్రామంలో ఇటీవలే కురుస్తున్న వర్షాలకు చెరువులు కుంటలు నిండి అలుగు పోస్తుండడంతో ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా అధికారులతో మాట్లాడి అంచనా వేసి బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానన్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఎమ్మెల్యే అన్నారు. ఈమేరకు సోమవారం ఆయన మండలంలోని ఎరసానిగూడెం చెరువును పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నాడు చెరువులు కుంటలు నిడివి కావని తెలంగాణ ప్రభుత్వం కెసిఆర్ వచ్చినాకనే చెరువులకు జల కల వచ్చిందని, తెలంగాణ ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకం ద్వారా 46వేల చెరువులను పూడికతీత ధ్వారా పునరుద్దరించారని, దీంతో తెలంగాణలో చెరువులు కాలువలు నీటితో కళకళలాడుతున్నాయని అన్నారు.

### ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ:

మండలంలోని యరసాని గూడెం గ్రామ సర్పంచ్ సింగిరెడ్డి వినోద శేఖర్‌రెడ్డి గారి అత్త సింగిరెడ్డి లక్ష్మమ్మ ఆనారోగ్యంతో మరణించడంతో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతదేహానికి పులా మాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సబ్యులను పరామర్శించారు.

## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

వలిగొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త

గ్రామాలను అన్ని రంగాల్లో మౌళిక సదుపాయాలతో అభివృద్ధి పర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మాందాపురం, నాతాళ్లగూడెం, సుకంకిశాల గ్రామాల్లో ఎంఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు, డ్రైనేజి కాలువల నిర్మాణాలను ప్రారంభించారు. ప్రత్యేకాభివృద్ధి నిధులతో నిర్మించనున్న సిసిస రోడ్లకు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ పనులకు శంఖుస్థాపన, మాందాపురంలో దివీస్ ఆజమాన్యం సౌజన్యంతో సమకూర్చిన రూ.19.50 లక్షల నిధులతో నిర్మించిన మహిళా భవనం ప్రారంభించి మాట్లాడారు. అనంతరం సుంకిశాల గ్రామంలో ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్ రాజు, జెడ్పీటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, సర్పంచులు సోలిపురం సాగర్‌రెడ్డి, ఉలిపె మల్లేశం, మొగిలిపాక నర్సింహా, ఎంపిటిసి మోతె నర్సింహా, బండారు ఎల్లయ్య, పడమటి మమత, కునపూరి కవిత, గూడూరు శ్రీధర్‌రెడ్డి, తుమ్మల వెంకటరెడ్డి, మొగిళ్ల శ్రీనివాస్, దివీస్ ఎసిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, వి.వంశీ కృష్ణ తదితరులున్నారు.

## జయశంకర్ ఆశయసాధన దిశగా ముందడుగు

మునుగోడు, ఆగస్టు 6 ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమ సిద్దాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ 88వ జయంతి వేడుకలు శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్, నారబోయిన రవి ముదిరాజ్‌లు పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు జయశంకర్ చూపిన పోరుబాట, ఉద ్యమ పాఠాలు, చైతన్యం యావత్ తెలంగాణ సమాజం గుండెల్లో చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశించినట్లుగా స్వయం పాలన సాకారమై కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ శ్వాసగా తెలంగాణే ధ్యాసగా మీరు నడిపిన పోరాటం స్పూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మాజీ జడ్పీటీసి పెద్దిటి బుచ్చిరెడ్డి, వైస్ ఎంపిపి అనంత వీణ స్వామిగౌడ్, కోఆప్షన్ రఫీక్, పాలకూరి నర్సింహ, ఉజ్వల రూరల్ డెవలమెంట్ అధ్యక్షుడు బొడ్డు నాగరాజు, సర్పంచ్ గుర్రాల పరమేష్, జంగిలి నాగరాజు, శేఖర్, గణేష్, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### నిడమనూరులో....

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం తెలంగాణ జాతిపిత, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మండల పరిషత్ సూపరింటెండెంట్ భువనగిరి రమేష్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ కోసం ఆయన తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. ఆయన కన్న కలలు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో సాధ్యమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి రామేశ్వరి మట్టారెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ మీరా, సైదులు, పద్మ, అబ్జాల్, అంజి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

### చండూరు రూరల్

తెలంగాణ సిద్దాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయమని భూతరాజు దశరథ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ 88వ జయంతి సందర్బంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా తెలంగాణ ఏర్పాటుకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆయన అలుపెరగని పోరాటం చేశారన్నారు. సిఎం కెసిఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం జయశంకర్ ఆశయాలను కొనసాగిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి సభ్యులు కోడి వెంకన్న, కురుపాటి సుదర్శన్, మొగుదాల వెంకన్న, ఇరిగి గురునాధం,చొప్పరి వెంకన్న అనురాధ, గజ్జెల కృష్ణారెడ్డి, బొడ్డు సతీష్, పున్న ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

### ఆలేరు టౌన్‌లో...

ఆలేరు పట్టణ కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా శనివారం నిర్వహించారు. అనంతరం స్థానిక టిఎన్‌జి భవన్ వద్ద ఆలేరు ఎమ్మెల్యే ప్రబుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, అడేపు బాలస్వామి, మోరిగాడి వెంకటేష్, బెతి రాములు, జూకంటి శంకర్, బింగి రవి, సారాబ్ సంతోష్ కుమార్, పత్తి వెంకటేష్, పూల శ్రవణ్, మురళి, కటకం మల్లేష్ ,జింకల భరత్, ఫాయజ్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

మర్రిగూడ, ఆగస్టు 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని సరంపేట గ్రామంలో శనివారం అంగన్‌వాడీ లెవల్ మానిటరింగ్ సపోర్టివ్ కమిటీ, విలేజ్ లెవల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మ మాట్లాడుతూ తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలన్నారు. బిడ్డ పుట్టిన నాటి నుండి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే పట్టించాలని, ఆరు నెలల తరువాత తల్లిపాలతో పాటు అదనంగా పోషకాహారాన్ని అందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కృష్ణ, గ్రామ పోలీస్ అధికారి యాదయ్య, ఎస్ఎంసి చైర్మన్ రాములు, అంగన్‌వాడీ టీచర్లు కలమ్మ, రంగమ్మ, ఆశా, యల్లమ్మ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని అంతంపేట, బండకింద తండ, కొట్టాల, ఇందుర్తి గ్రామాల్లో సైతం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు.

## కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరహార దీక్షలు

మర్రిగూడ, ఆగస్టు 6 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వర్గీకరణపై గత 12 రోజులుగా మర్రిగూడ చౌరస్తాలో నిరవధిక దీక్ష కొనసాగుతుంది. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ఎమ్మార్పీఎస్ వర్గీకరణకు వ్యతిరేకంగా బిజెపిపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రిలే దీక్షలు నిర్వహిస్తున్నట్లు మండల ఇంచార్జి జిల్లా తిరుమలేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దామెర సత్తయ్య, రమేష్, కళ్యాణ్, జంగయ్య, శ్రీనివాస్, వెంకటయ్య, మల్లేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## అద్దంకి దయాకర్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

భువనగిరి, ఆగస్టు 06 ప్రభాతవార్త :

భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటిరెడ్డి పట్ల చండూరు కాంగ్రెస్ సభలో అద్దంకి దయాకర్ మాట్లాడడం దారుణమని, వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. కోమటిరెడ్డి వెంకటిరెడ్డికి అద్దంకి దయాకర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రిన్స్ కార్నర్ వద్ద అద్దంకి దయాకర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్ పడిగెల రేణుకప్రదీప్, ఈరపాక నర్సింహ, జిల్లా కాంగ్రెస్ ఓబిసి విభాగం అధ్యక్షులు గోదా రాహుల్‌గౌడ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా గిరీష్ కుమార్, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ముత్యాల మనోజ్, యువజన నాయకులు గ్యాస్ చిన్న, అందె నరేష్, మల్లారెడ్డి, బింగి నరేష్, నవీన్, మల్లేశ్, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూర్‌లో...

మునుగోడు నియోజకవర్గం పరిధిలోని చండూరు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై అద్దంకి దయాకర్ మాట్లాడిన తీరుపై వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అద్దంకి దయాకర్ తుంగతుర్తి నియోజకవర్గంలో కార్యకర్తలకు అండగా లేకపోయినా రెండు సార్లు టికెట్ ఇచ్చి అండగా ఉన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం అమానుషమని ఆయన విమర్శించారు. ప్రజా క్షేత్రంలో ఉండి ప్రజా సమస్యలపై స్పందించే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై ఎవరికీ విమర్శించే హక్కు లేదన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి కొమ్ము సత్యనారాయణ, ముషిపట్ల సర్పంచ్ పైళ్ళ విజయ నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ తండ సత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కారుపోతుల వెంకన్న, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహ్మద్ ఆయాజ్, కొప్పుల క రుణాకర్‌రెడ్డి, తీగల నర్సింహారెడ్డి, కొనతం నరేందర్‌రెడ్డి, ఎండి.బాబర్ త దితరులు పాల్గొన్నారు.

## స్థలం ఇప్పించడం కోసం కృషి చేస్తా

భువనగిరి, ఆగస్టు 06 ప్రభాతవార్త :

దేవస్థానం యాదగిరిగుట్టలో ముదిరాజ్ సంఘం భవనం నిర్మాణానికి స్థలం ఇప్పించడం కోసం తనవంతు కృషి చేస్తానని భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు అన్నారు. యాదగిరిగుట్టలో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ స్థలం కోసం శనివారం భువనగిరిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ అంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ తిరుపతి యాదాద్రి టెంపుల్ నందు ముదిరాజ్ సంఘ భవనం నిర్మించుటకు ముందుకు వచ్చిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. స్థలం కోసం త్వరలోనే ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బండారు యాదగిరి, మున్సిపల్ కౌన్సిలర్ దిడ్డికాడి భగత్ ముదిరాజ్, తుమ్మల పాండు, ఉపాధ్యక్షులు బుంగపట్ల యాకయ్య, శక్తికాడి వెంకన్న, సంఘం మండల అధ్యక్షులు ఎనబోయిన సత్యనారాయణ, అంగాల బాలరాజ్, నర్సింహ, అజయ్య, బర్ల పోచయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వం నుండి కుమ్మరి కుల వృత్తులకు ప్రోత్సాహం

భువనగిరి, ఆగస్టు 06 ప్రభాతవార్త :



భువనగిరి పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా స త్పతి ముఖ్య అతిథిగా హాజరై కుమ్మరి కుల వృత్తిదారులకు ఆధునిక యంత్ర పరికరాల పంపిణీలో భాగంగా ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం నుండి లక్షకు 80 శాతం సబ్సిడితో అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమ్మరి శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్స్ చేసిన డెమో పరికరాలను పరిశీలించి, తయారు చేయడం జరిగింది. పర్యావరణాన్ని కాపాడుతూ మట్టి విగ్రహాలను, మట్టి పాత్రలను వినియోగించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, జెడ్పి చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి పి.యాదయ్య, మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, వార్డు కౌన్సిలర్లు, కమ్యూనిటీ లీడర్స్, కుమ్మర కుల వృత్తివారు తదిరతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మెడలు వంచి పేస్కేలు సాధించుకుంటాం

భూదాన్‌పోచంపల్లి, ఆగస్టు 06 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచి వీఆర్‌ఏల పేస్కేల్ జీఓను సాధించుకుంటామని వీఆర్‌ఏల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పురపాలక కేంద్రంలోని వీఆర్‌ఏలు చేపట్టిన రిలే నిరాహార దీక్ష 14వ రోజు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వీఆర్‌ఏల సమస్యలు తీరే వరకు ఉద్యమిస్తామన్నారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన పేస్కేలును అమలు చేయాలని, వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని, వీఆర్‌ఏలకు ప్రమోషన్‌లు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గూడూరు అంజిరెడ్డి, రాంచంద్రారెడ్డి, విష్ణు, మదు, అనీల్, ఊషయ్య, రమేష్, మల్లేష్, రామకృష్ణ, స్వామి, కవిత, జ్యోతి పాల్గొన్నారు.

## బిడ్డకు తల్లిపాలు అమృతం

భువనగిరి, ఆగస్టు 06 ప్రభాతవార్త :

తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం అని జెడ్పిటిసి సుబ్బూరు బీరుమల్లయ్య అన్నారు. శనివారం మండలంలోని బస్వాపురం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిడ్డ సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా ఎదగాలంటే కనీసం రెండేళ్లపాటు తల్లిపాలు తాగించాలని తెలిపారు. అనంతరం తల్లిపాల విశిష్టతపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బస్వాపురం సర్పంచ్ కస్తూరి మంజుల శ్రీశైలం, అంగన్వాడి సూపర్‌వైజర్ హరిత, గ్రామ పంచాయితీ కార్యదర్శి రాము, ప్రధానోపాధ్యాయులు శశికుమార్, గొలి లింగయ్య, అంగన్వాడి టీచర్లు షాహిన్ బేగం, రేణుక, తల్లులు కిశోర బాలికలు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో ఉచిత వైద్యశిభిరం

భువనగిరి, ఆగస్టు 06 ప్రభాతవార్త :

భువనగిరి మండలం అనంతారం గ్రామంలో ఉన్న మహాత్మా జ్యోతి పూలె తెలంగాణ బిసి గురుకుల హాస్టల్లో శనివారం పిల్లలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రవీంద్ర, డాక్టర్ అనీల్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రెడ్డి, పర్యవేక్షకులు నవీన్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్ సుభాష్, వసద, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూసి జలం కాలకోట విషం

భూదాన్‌పోచంపల్లి, ఆగస్టు 06 ప్రభాతవార్త :

మూసి జలం కాలకోట విషం అని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నర్సింహా అన్నారు. శనివారం పురపాలక కేంద్రంలో సిపిఎం మండల కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి అధ్యయనంలో మూసి జలం కాలుష్యమయం అని ప్రమాదకరమైన నదుల్లో మూసి నది 22వ స్థానంలో ఉందన్నారు. మూసి నీటిలో 48 రకాల క్రియాశీలక రసాయనాలు, ఫార్మా కంపనీల వ్యర్థాలు డంప్ అవుతున్నాయన్నారు. భూగర్భ జలాలు కాలుష్యం కావడంతో కూరగాయలు, ఆకుకూరలు, పంటలు విషమయమవుతున్నాయన్నారు. మానవుల్లో, జంతువుల్లో వివిధ రకాలైన కిడ్నీ వాపులు, గొంతు, కడుపు నొప్పి, క్యాన్సర్‌లు వస్తున్నాయన్నారు. ప్రభుత్వం మూసి నీటిని ప్రక్షాలన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, కోరె బాల్‌నర్సింహా, గూడూరు అంజిరెడ్డి, కోట రాంచంద్రారెడ్డి, మంచాల మదు, జంగయ్య, కృష్ణరెడ్డి, అనీల్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

భూదాన్‌పోచంపల్లి రూరల్, ఆగస్టు 06 ప్రభాతవార్త :

దేశ్‌ముఖి గ్రామాభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు మానుకోవాలని ఎంపిపి మాడుగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోటి 76 లక్షలు సింగల్ రోడ్డుకు రెన్యువల్ కోసం మంజూరు కాగా పిలాయిపల్లి, బాటసింగారం ప్రొసీడింగ్ కాపీ, డబుల్ రోడ్డు కోసం పిలాయిపల్లి నుండి దేశ్ ముఖి వరకు 4 కోట్ల 50 లక్షలతో వర్క్ చేయడం జరుగుతుందని తెలిపారు. దేశ్‌ముఖి నుండి మన రెవెన్యు పరిధి వరకు రెండు కిలోమీటర్లకు రూ.3 కోట్ల 18 లక్షల టెండర్ల వేయడం జరిగిందని, కల్వర్టులు పూర్తి చేయగా పనులు పురోగతిలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అవగాహన రాహిత్యంతో మాట్లాడవద్దని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి పాక వెంకటేశ్ యాదవ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, టిఆర్ఎస్ జిల్లా నాయకులు కోట మల్లారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు సామ రవీందర్‌రెడ్డి, నాయకులు బత్తుల శ్రీశైలంగౌడ్, చిలువేరు బాల్‌నర్సింహా, వస్పరి మహేష్, రేవల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ పల్టీ కొట్టి డ్రైవర్ మృతి

అడ్డగూడూర్, ఆగస్టు 06 ప్రభాతవార్త :

అడ్డగూడూర్ మండలంలోని కోటమర్తి గ్రామంలో పాశం రమేష్ అనే రైతు పొలం దున్నుతుండగా ట్రాక్టర్ తిరగబడి బయటికి తీసే ప్రయత్నంలో భాగంగా డ్రైవర్ రైతు ట్రాక్టర్ తలక్రిందులుగా పల్టీ కొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందారు. చుట్టుపక్కల కూలీలు గమనించి జెసిబి సహాయంతో మృతున్ని వెలికితీశారు. స్థానికుల వివరాల ప్రకారం రైతు చాకచక్యంగా వ్యవహరించకపోవడంతో దిగుబడికి లోనైన ట్రాక్టర్‌ను తీసే ప్రయత్నంలో ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. రమేష్ మృతదేహనికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతదేహాన్ని అడ్డగూడూర్ పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

మోటకొండూర్, ఆగస్టు 06 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో ఆటోమొబైల్ షాప్ నిర్వహకుడు, అయ్యప్ప సేవా సమితి కోశాధికారి వట్టిపల్లి శ్రీనివాస్ తన షాప్‌లో ఆకస్మికంగా చాతి నొప్పితో అపస్మారక స్థితిలో పడి ఉండగా గమనించిన స్థానికులు భువనగిరి ఏరియా ఆస్పత్రికి హుటాహుటిన తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆయన మృతిపట్ల అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు బొస్కరిని రఘునాథరాజు, దొంతిరి నీరజా నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీశైలం, భూమండ్ల శ్రీనివాస్ సంతాపం వ్యక్తం చేశారు.

## విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించాలి

భూదాన్‌పోచంపల్లి, ఆగస్టు 06 ప్రభాతవార్త :

కరోనా కారణంగా విద్యార్థులలో విద్య లోపించి కనీస సామర్థ్యాలను కోల్పోయారని విద్యార్థుల్లో సామర్థ్యాలో పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా పరిశీలకులు చొల్లేటి శ్రవణ్‌కుమార్ శనివారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో రెండవ విడత ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 39 మంది ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు 3 రోజుల పాటు ఆంగ్లము, పరిసరాల విజ్ఞానం, గణితంలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, రిసోర్స్ పర్సన్ విజయలక్ష్మి, రాజేశ్వరి, రవికాంత్, నాగేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పైళ్ళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

భూదాన్‌పోచంపల్లి రూరల్, ఆగస్టు 06 ప్రభాతవార్త :

మండలంలోని గౌస్‌కొండ గ్రామానికి చెందిన దుబ్బాక సాయిలు మృతిచెందడంతో వారి కుటుంబానికి పైళ్ళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5000 ఆర్థిక సహాయాన్ని నాయకులు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వాకిటి బాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ పక్కీరు లావణ్య దేవేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ గుర్రం బాల్‌రెడ్డి, నాయకులు పోచయ్య, లక్ష్మారెడ్డి, దేవేందర్, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గొంగిడి వెంకట్‌రెడ్డి, లింగాల మదు, మల్లేశ్, వీరేశం, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సమాజానికి స్ఫూర్తిప్రధాత ఆచార్య జయశంకర్

భువనగిరి, ఆగస్టు 06 ప్రభాతవార్త :



తెలంగాణ సమాజానికి ఎన్నటికీ స్ఫూర్తి ప్రధాత ఆచార్య పోఫెసర్ జయశంకర్ అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శనివారం జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి, రెవెన్యు అడీషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించుకుంటూ, తెలంగాణ బావజాల వ్యాప్తికి జయశంకర్ తన జీవితాన్ని దారపోశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్‌డిఏ ఎం.ఉపేందర్‌రెడ్డి, జిల్లా వెనుకబడిన త రగతుల సంక్షేమ శాఖ అధికారి పి.యాదయ్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ న వీన్ కుమార్, జీఎం ఇండస్ట్రీస్ శ్రీలక్ష్మి, అధికారులు, త దితర సిబ్బంది పా ల్గొన్నారు.

భువనగిరిలో...

ప్రొఫెసర్ జయశంకర్ గొప్ప సిద్ధాంతకర్త అని జెడ్పిచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. జయశంకర్ జయంతి సందర్భంగా శనివారం జెడ్పి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం ఎంతో కృషి చేశారన్నారు. జయశంకర్ సార్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఈఓ బి.శ్రీనివాస్ రావు, వినోద్, రవి, శ్రీనివాస్, నాగేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

మోత్కూర్‌లో...

తెలంగాణ బావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జన్మదినం సందర్భంగా శనివారం మోత్కూర్ గ్రంథాలయానికి ప్రభుత్వ పిఈటి ఉపాధ్యాయులు పి.రవిచందర్ తన తండ్రి జ్ఞాపకార్థం మహనీయుల చిత్రపటాలను గ్రంథాలయానికి బహుకరించారు. జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ కొమటి మత్స్యగిరి, వైస్ చైర్మన్ పి.స్వామిరాయుడు, గ్రంథాలయ ఇంచార్జ్ చిలుకమర్రి బాబుచారి, డైరెక్టర్ దొంతోజు శ్రీనివాసచారి, చేపూరి బిక్షం, మహబూబ్ అలీ, చామకూరి శ్రీకాంత్, అర్జున్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూర్‌లో....

మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద టిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో ఆచార్య జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్‌వి నియోజకవర్గ కార్యదర్శి బాలెంల అరవింద్, నిజాం కాలేజ్ ఇంచార్జ్ బాలెంల అవినాష్, మాజీ కార్యదర్శి రేకల ప్రవీన్, విశ్వనాద్, మోహన్‌బాబు, రామకృష్ణ, సురేష్, నరేష్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎం)లో....

తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను శనివారం ప్రభుత్వ,ప్రయివేట్ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మోటకొండూర్‌లో....

మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ తహశీల్దార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ జ్యోతి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

# చందుపట్ల ఉపసర్పంచ్‌గా సాగర్‌రెడ్డి

భువనగిరి, ఆగస్టు 06 ప్రభాతవార్త :



మండలంలోని చందుపట్ల గ్రామ ఉపసర ్పంచ్‌గా సామ విద్యాసాగర్‌రెడ్డి ఏ కగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో జరిగిన అవగాహన ప్రకారం మొదటి 2 1/2 ఏండ్లు పిట్టల కళ్యాణి తదుపరి సామ విద్యాసాగర్‌రెడ్డి ఎన్నిక అ వగాహనతో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా ఎంపిడిఓ రమనారాజు ఆద్వర్యంలో సర్పంచ్ చిన్నం పా ఒడు, ఎంపిఓ అనురాధ, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ మాజి చైర్మన్ భలుగురి మ దుసూదన్‌రెడ్డి, జమ్ముల రమేష్, కంకల కిష్టయ్య, గ్రామ అధ్యక్షులు దంతూరి సత్యనారాయణ, మాయ బాల్‌నర్స య్య తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకి దయాకర్ దిష్టిబొమ్మ దగ్ధం

అడ్డగూడూర్, ఆగస్టు 06 ప్రభాతవార్త :

అడ్డగూడూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ అద్దంకి దయాకర్ మునుగోడు నియోజకవర్గం చండూరులో జరిగిన బహిరంగ సభలో ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ క్షమాపన చెప్పాలని డిమాండ్ చేస్తూ అద్దంకి దయాకర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మిదేవి కాల్వ గ్రామ సర్పంచ్ మారగోని అంజయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలెంల సురేష్, పాక సింహాద్రి, కప్పల రాజేష్, షకిల్, లింగమల్లు, వీరేష్, సుదాకర్, యాదగిరి, వెంకన్న, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# విఆర్‌ఏలకు కాంగ్రెస్ మద్దతు

ఆత్మకూర్(ఎం), ఆగస్టు 06 ప్రభాతవార్త :

సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేస్తున్న విఆర్‌ఏలకు ఆలేరు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్ ్జ బీర్ల అయిలయ్య శనివారం మద్దతు ప్ర కటించారు. ఈ సందర్భంగా విఆర్‌ఏల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం, పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, వైస్ ఎంపిపి బాషబోయిన పద్మ, సర్పంచ్ నగేష్, వెంకన్న, యాదయ్య, రాంరెడ్డి, నాయకులు ఎం.సిద్దులు, కె.హేనుమంతుగౌడ్, అ నంతరెడ్డి, ఉప్పలయ్య, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

# సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణి

ఆత్మకూర్(ఎం), ఆగస్టు 06 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని గవ్వల బాలరాజు రూ.35 వేలు, గుండెగాని మల్లయ్య రూ.32 వేలు, ఆరె నర్స య్య రూ.25 వేలు, ఎస్‌కె నేహ రూ.19 వేల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల టిఆర్‌ఎస్ అద్యక్షులు బిసి చందర్‌గౌడ్, ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డిలు పంపిణి చెశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి డైరెక్టర్ కోరె బిక్షపతి, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మేడి రా ంనర్స య్య, మోత్కూర్ మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, గ్రామ శాఖ అ ధ్యక్షులు కోరె వెంకన్న, కాలె మల్లేశ్, సోలిపురం అరుణ తదితరులు పా ల్గొన్నారు.

# ఇందిరా అనాధ వృద్దాశ్రమంలో అన్నదానం

మునగాల, ఆగస్టు 6 ప్రభాతవార్త

మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాధ వృద్దాశ్రమంలో నడిగూడెం మండలం కేశవాపురం గ్రామానికి చెందిన గ్రామ కమ్మ సంఘం అధ్యక్షుడు కొల్లు వెంకటేశ్వర్లు దివ్య దంపతుల కుమారుడు విశ్వక్ పుట్టిన రోజు సందర్బంగా శనివారం ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న సామాజిక ఉద్యమకారుడు వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ తన పిలుపు మేరకు ఇలా పుట్టిన రోజు, వివాహ వార్షికోత్స వాలు, తదితర శుభకార్యాలు అనాధ వృద్దాశ్రమంలో నిర్వహించి వారికి ఒక రోజు ఆకలి తీర్చడం శుభపరిణామమన్నారు. అన్నదాత వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మా బాబు పుట్టిన రోజు వేడుకలు ఆశ్రమంలో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బొ ల్లు బాపయ్య చౌదరి, సత్యవతి, పుల్లారెడ్డి, విమలమ్మ, పాషా తదితరులు పా ల్గొన్నారు.

# కెజిబివిని తనిఖీ చేసిన ఎంపిపి

మునగాల, ఆగస్టు 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం ఎంపిపి యలకా బిందు ఆకసి ్మకంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, తరగతి గదులను పరిశీలించి విద్యార్థినిలతో మాటా ్లడారు. ఈ సందర్బంగా విద్యార్థినిలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదిలో ఫ్యాన్లు తి రగడం లేదని, వంట గది పరిశుభ్రంగా లేదని భోజనం తయారీలో రేషన్ బియ్యం కలుస్తున్నట్లు పరిశీలనలో వెల్లడైందన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినిలకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట వైస్ ఎంపిపి బుచ్చిపాపయ్య, ఎంపిటిసిలు కాసర్ల క ల్పన, ఉప్పుల రజిత, ఎంపిడివో వెంకటేశ్వర్లు, ఎంపివో భూపాల్‌రెడ్డి, కార్యదర్శి శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# మాతాశిశు సంరక్షణకు ప్రభుత్వం కృషి

కోదాడ రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త



మాతా శిశు సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కిషోర బాలికలకు పోషకాహార కిట్‌లను పంపిణీ చేసి పట్టణంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్స వాల ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకవర్గాల కాలంలో మాతా శిశు సంరక్షణ గాలికి వ దిలేయడంతో శిశు మరణాలతో పాటు కాన్పు సమయంలో మహిళలు సైతం కన్నుమూసే వారని తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత శిశు మరణాలతో పాటు కాన్పు గండాలను లేకుండా చేసిందన్నారు. శిశువు తల్లి గ ర్భంలో ఉన్నప్పటి నుండి సుఖ కాన్పుతో ఇంటికి చేరే వరకు ప్రభుత్వమే కంటికి రెప్పలా కాపాడుతుందన్నారు. అంగన్‌వాడీల ద్వారా పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు, కిశోర బాలికలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ మహిళా సంక్షేమానికి భరోసా ఇచ్చామన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల వేతనాలు పెంచి సిబ్బంది సమస్యలను కూడా పరిష్కరించామన్నారు. అ ంగన్‌వాడీల ద్వారా పౌ ష్టికాహారం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతా కవితారెడ్డి, సిడిపివో అనంతలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ నిరంజన్, మెడికల్ ఆఫీసర్ శైలజ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు శివకుమారి, అంజమ్మ, మంగమ్మ, కౌన్సిలర్లు గుండెల సూర్యనారాయణ, ఖదీర్, కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్, లలిత, వంటిపులి రమా శ్రీనివాస్, అలా ్వల వెంకట్, మైసా ర మేష్, చింతల నాగేశ్వరరావు, అనంతారపు బ్రహ్మం, సంపెట ఉపేందర్, బత్తుల ఉపేందర్, కోదాటి కృష్ణయ్య, కనగాల శ్రీధర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**మునగాలలో....**

మండల కేంద్రంలో శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్స వాల సందర్బంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా పాఠశాల విద్యార్థులతో మండల కేం ద్రంలోని గణపవరం క్రాస్‌రోడ్డులో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా సంక్షేమ అధికారి, సిడిపివో అనంతలక్ష్మిలు మాట్లాడుతూ తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలన్నారు. బిడ్డ పుట్టిన నాటి నుండి ఆరు నెలల పాటు త ల్లిపాలు మాత్రమే పట్టించాలని, ఆరు నెలల తరువాత తల్లిపాలతో పాటు అదనంగా పోషకాహారాన్ని అందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యలకా బి ందు, ఎంపిడివో వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య, పోషణ అభియాన్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం వి కలాంగ కిశోర బాలబాలికలకు పోషకాహార కిట్‌లను అందజేశారు.

**నడిగూడెంలో....**

తల్లిపాల వారోత్స వాల్లో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమన్నారు. తల్లి పాలు తాగితేనే బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లి పాలు బిడ్డకు జీవామృతమని పేరొ ్కన్నారు. ఈ సం దర్బంగా పోషాకాహార కిట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, వైద్యాధికారి లక్ష్మీప్రసన్న, ఎంపిడివో యర్రయ్య, ఎపిఎం రా మలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఏంజినా జూలీ, ఎంపివో లింగారెడ్డి, సూ పరింటెండెంట్ ఇమామ్, ఉపసర్పంచ్ నసీమా తదితరులు పాల్గొన్నారు.

# ప్లకార్డులతో విఆర్‌ఎల నిరసన

నడిగూడెం, ఆగస్టు 6 ప్రభాతవార్త

సమస ్యలు పరిష్కరించాలని కోరుతూ విఆర్‌ఎలు చేపట్టిన సమ్మె 13వ రోజుకు చేరింది. శనివారం ప్లకార్డులతో నిరసన తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పందిటి క్రాంతికుమార్, నాయకులు దీక్ష శిబిరాన్ని సం దర్శించి మద్దతు తెలిపారు. శాసనసభలో ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. విఆర్‌ఎల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పరిరక్షణ సమితి సభ్యులు యాకూబ్, విఆర్‌ఎలు భద్రయ్య, నాగమణి, పల్లపు శ్రీనివాస్, వెంకన్న, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ రిలే నిరహార దీక్షలు

నడిగూడెం, ఆగస్టు 6 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని, వెంటనే పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని కోరుతూ శనివారం మండల కేంద్రమైన నడిగూడెంలో ఎమా ్మర్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరహార దీక్షలు చేపట్టారు. ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు పిడమర్తి సైదులు, మండల మహాజన సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు మిట్టగణుపుల మోషయ్య మాట్లాడుతూ ఎబిసిడి వర్గీకరణకు చట్టబద్దత కల్పించే విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. మాదిగలకు న్యాయం చేయడంలో తాత్సా రం చేస్తున్నారన్నారు. సమస్య పరిష్కారమయ్యేంత వరకు ఆందోళన కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దున్నా రాజు, క్రాంతికుమార్, లక్ష్మణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనకు దిశానిర్దేశం చేసిన మహనీయుడు

కోదాడ టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సాధనకు పునాధులు వేసి ఉద్యమానికి దిశా నిర్దేశం చేసిన ఘనుడు, మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపిపి చింతా కవితారెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అరి ్పంచారు. ఈ సందర ్బంగా ఆమె మాట్లాడుతూ జీవితాంతం తెలంగాణ కోసమే బతికి తెలంగాణ కోసమే కలలు కంటూ తెలంగాణ సాధనకై అహర్నిశలు కృషి చేసి తెలంగాణ ఉద్యమానికి దిశానిర్దేశం చేసి నిధులు, విధులు, నియామకాల్లో తెలంగాణకు, తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను తన మేథోశక్తితో తెలంగాణ వ్యాప్తంగా ప్రచారం చేసి తెలంగాణ జాతిని జాగృతపరిచిన మహా మేధావి అని కొనియాడారు. నేటి యువతరం ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయశ్రీ, ఎంపివో పాండురంగన్న, ఎంపిటిసి శంకరశెట్టి కోటేశ్వరరావు, పిఆర్‌ఎఈ రాము, సీనియర్ అసిస్టెంట్ వెంకన్న, మండల కోఆర్డినేటర్ సైదులు, కార్యాలయ సిబ్బంది రవినాయక్, అలేఖ్య తదితరులు పా ల్గొన్నారు.

**అనంతగిరిలో...**

మండల పరిషత్ కార్యాలయంతో పాటు పలు గ్రామాల్లోని కార్యాలయాల్లో తెలంగాణ సిద్దాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ జయశంకర్ జీవితం తెలంగాణకు తొలి, మలిదశ ఉద్యమాల్లో పణంగా పెట్టారని, ఆయన చేసిన కృషి అద్వితీయమని పేర్కొన్నారు. జయశంకర్ జయంతిని పురస్కరించుకుని వాయిలసింగారం గ్రామంలో పండ్లు, పూల మొక్కలు సర్పంచ్ బుర్రా రజిత ప ంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, ఎంపిడివో శ్రీనివాసరావు, ఎంపీవో నాగేశ్వరరావు, సీనియర్ అసి స్టెంట్ కిరణ్, ఎపివో శ్రీనివాసరావు, కొల్లు సుబ్బారావు, కార్యదర్శి అక్షయ్‌తేజ, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

**మునగాలలో.....**

తెలంగాణ సిదా ్ధంతకర్త, ప్రొఫెసర్ దివంగత కొత్తపల్లి జయశంకర్ 88వ జయంతిని శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్, గ్రామపంచాయితీ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన చిత్రపటాలకు ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, ఎంపిడివో వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జయశంకర్ చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం కొనసాగిందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిటిసిలు ఉప్పుల రజిత, కాసర్ల కల్పన, పంచాయితీ కార్యదర్శి శ్వేత, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక శాఖా గ్రంధాలయంలో జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారిణి దేవబత్తిని లలితాదేవి, సిబ్బంది అనంతుల శ్రీను, పాఠకులు రవి, మోహన్, నరేందర్, లక్ష్మినారాయణ, సతీష్, గోపాల్‌రెడ్డి, నాగేందర్, మహేష్, ఈశ్వర్, ఉపేందర్, రమేష్, నరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**నడిగూడెంలో....**

తెలంగాణ సిద్దాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో, గురుకుల పాఠశాలలో, తెల్లబెల్లి ఉన్నత పాఠశాల, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఘనంగా నిర్వహించారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రవికృష్ణ, రేణుక, ప్రధానోపాధ్యాయులు శరత్‌బాబు, ఎస్ఐ ఎం. ఏ డుకొండలు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జయశంకర్ ఆశయాలను సాధించాలన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడంలో ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. తెలంగాణ సా ధనకు జీవితాన్ని త్యాగం చేశారని ఆయన ఆశయాలు ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**చిలుకూరులో....**

మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో తెలంగాణ సిద్దా ్ధంతకర్త, ప్రొఫెసర్ దివంగత కొత్తపల్లి జయశంకర్ 88వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన చిత్రపటానికి సర్పంచ్ పులగం ర వీంద్రకుమార్, కార్యదర్శి అవినాష్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జయశంకర్ చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 32వ రోజుకు చేరిన రాధమ్మ భూ పోరాట దీక్ష

మర్రిగూడ, ఆగస్టు 6 ప్రభాతవార్త

గత 32 రోజులుగా శివన్నగూడ గ్రామానికి చెందిన గోల్కొండ రాధమ్మ దీక్ష కొనసాగుతుంది. సంబంధిత అధికారులు విధుల దుర్వినియోగానికి పాల్పడి అగ్రవర్ణాలతో కుమ్మక్కై ధరణి పోర్టల్ సాకుతో రాధమ్మకు అన్యాయం చే యడంతో తనకు న్యాయం చేయాలని రాధమ్మ దీక్ష కొనసాగిస్తుంది. ఇందుకు సంఘీభావంగా అఖిలపక్ష నాయకులు, ప్రజా సంఘాల నాయకులు రాధమ్మ దీక్షకు మద్దతు తెలుపుతున్నారు. ఈ దీక్షలో ఈదుల భిక్షంరెడ్డి, బూడిద సురేష్, కళ్లెం యాదగిరిరెడ్డి, పగడాల లింగయ్య, కొత్త వెంకటయ్య, పోలగోని యాదయ్య, రాములు, యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకి దయాకర్ వెంటనే ఎంపీ కోమటిరెడ్డికి క్షమాపణ చెప్పాలి

**నల్లగొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త:**

చండూర్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై అద్దంకి దయాకర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అభిమానులు ఫైర్ అయ్యారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి అద్దంకి దయాకర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చండూర్ సభలో ఎంపీ కోమటిరెడ్డిపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం నల్లగొండ పట్టణంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ, ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అద్దంకి దయాకర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అద్దంకి దయాకర్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, అలీ సుభాష్‌లు మాట్లాడుతూ చండూర్‌లో జరిగిన బహిరంగ సభలో అద్దంకి దయాకర్ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించే విధంగా ఉన్నాయన్నారు. ఆయన వెంటనే ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై అద్దంకి దయాకర్ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించకుని క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సమద్, ఇంతియాజ్, గడిగ శ్రీనివాస్, బుర్రి యాదయ్య,ఫసహాత్ అలీబాబా, ఖలీల్, బాలకృష్ణ, నంద్యాల బ్రహ్మానందారెడ్డి, మామిడి కార్తీక్, జంజరాల గిరి, పాదం అనిల్, అంజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు తప్పకుండా సర్వసభ్య సమావేశాలకు హాజరు కావాలి

**-సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు క్షేత్రస్థాయిలో అమలయ్యే విధంగా పటిష్ట చర్యలు చేపట్టాలి**

**-తిప్పర్తి మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే కంచర్ల**

**నల్లగొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలాలు లబ్ధిదారులకు అందించడంలో అధికారులది కీలకపాత్ర అని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం తిప్పర్తి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి కంచర్ల భూపాల్‌రెడ్డి హాజరై పలు అంశాలపై సూచనలు చేశారు. గ్రామాలలో సీసీరోడ్ల అంచుల వెంట మట్టితో నింపాలని, ఎప్పటికప్పుడు వాటిని శుభ్రపర్చాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున డాక్టర్లు, ప్రజాప్రతినిధులను సంప్రదించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. డాక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులను పెంచాలని అదేవిధంగా సహజ కాన్పులకు ప్రభుత్వ ప్రోత్సహాకాలు అందిస్తున్నందున ఆ దిశగా కృషి చేయాలన్నారు.

# రాష్ట్ర సాధన కోసం ప్రొపేసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయం

**నల్లగొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థి దశ నుండే పోరాడిన మహోన్నత వ్యక్తి , తెలంగాణ సిద్ధాంత ప్రొపేసర్ కొత్తపపలి జయశంకర్‌సార్ అని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రొపేసర్ కొత్తపల్లి జయశంకర్ 88వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరు పొందిన ప్రొపేసర్ కొత్తపల్లి జయశంకర్ గారు ఆగస్టు 6, 1934 వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేటలో జన్మించారన్నారు. 1952లో నాన్‌ముల్కీ ఉద్యమంలో పాల్గొన్నారని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని అన్నారు. ప్రొపేసర్ జయశంకర్ వారు ఎంతో మందికి మార్గనిర్దేశకులని పేర్కొన్నారు. తెలంగాణ సాధన వలన సాదించే విజయాలను గురించి ముందుచూపుతో ఆలోచించిన వ్యక్తి ప్రొపేసర్ జయశంకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.చంద్రశేఖర్, ఏఓ మోతిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విఆర్‌ఎల దీక్షకు వైఎస్ఆర్ సిపి సంఘీభావం

**బీబీనగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త**

కెతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విఆర్‌ఎ జెఎసి ఆధ్వర్యంలో జరుగుతన్న దీక్షల్లో భాగంగా బీబీనగర్ మండల తహశీల్దార్ కార్యాలయం ముందు విఆర్‌ఎలు చేపట్టిన నిరవదిక దీక్షలకు శనివారం వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షులు మహ్మద్ అతహార్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఆర్‌ఎల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి జిల్లా నాయకులు సుర్వి వెంకటేశంగౌడ్, లింగాచారి, మండల నాయకులు శ్రావణ్‌కుమార్, సాయి నివాస్, మైనార్టీ నాయకులు వాహిద్, ఆసద్, విఆర్‌ఎల జెఎసి జిల్లా గౌరవ అధ్యక్షులు కల్లూరి మల్లేశం, గడ్డం శ్రీనివాస్, బింగి శ్రీనివాస్, బాలరాజు, పారిజాత తదితరలున్నారు.

# బిజెపి నాయకులపై అవాకులు చెవాకులు పేలితే చూస్తు ఊరుకోం

**-బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్**

**నల్లగొండ టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త:**

దేశ ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమీత్‌షాలపై ఏకవచనంతో మాట్లాడిన కాంగ్రెస్ నాయకులను బిజెపి కార్యకర్తలు తిరగబడి తరిమి కొడుతారని బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మునుగోడులో జరిగిన కాంగ్రెస్ సబలో కొంతమంది నాయకులు సభా మర్యాదలు లేకుండా మాట్లాడటం దురదృష్టకరమన్నారు. భారత ప్రధాని నరేంద్రమోదీ పాలనను ప్రపంచ దేశాలన్ని గర్విస్తుంటే ఇక్కడి కాంగ్రెస్ నాయకులు మాత్రం ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడటం ఆ పార్టీకే చెల్లుతుందన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ బిజెపిలోకి వస్తే సా ్వగతిస్తామన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నర్సింహారెడ్డి మాట్లాడుతూ మునుగోడు బహిరంగ సభలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడిన తీరును ప్రజాస్వాములందరూ ఖండించాలన్నారు. రెవంత్‌రెడ్డి ఒక నిందితుడిగా ఉండి ఇంకో నిందితుడి గురించి మాట్లడటం హాస్యస్పదంగా ఉందన్నారు. విలేకర్ల సమావేశంలో రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, జిల్లా నాయకులు బోగరి అనిల్‌కుమార్, దాయం అనిల్‌కుమార్, దాసరి సాయి తదితరులు ఉన్నారు.




# నల్లగొండలో సందడి చేసిన ఆకాశవీధిలో సినిమా హీరోయిన్



**నల్లగొండ టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త:**

ఆకాశవీధిలో సినిమాలో హీరో గౌతమ్‌కృష్ణ, హీరోయిన్ పూజితలు శనివారం నల్లగొండలో సందడి చేశారు. సూర్యాపేట పట్టణంకు చెందిన హీరో గౌతమ్ కృష్ణతో పాటు హీరోయిన్ నల్లగొండ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి సినిమాను ఆదరించాలని స్థానికులను కోరారు. పట్టణంలోని పెద్దగడియారం చౌరస్తా, ప్రకాశంబజార్, బస్టాండ్, ప్రధాన వీధులకుండా మిర్యాలగూడ రోడ్డులో ప్రదర్శన నిర్వహించారు. దీంతో పలువురు యువత వారిని కలిసి సెల్ఫీలు దిగారు. అనంతరం హీరో గౌతమ్‌కృష్ణ మాట్లాడుతూ సెప్టెంబర్ 2న తెలంగాణలోని అన్ని థియేటర్లలో సినిమా విడుదల అవుతుందని లవ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఉన్న ఈ ఆకాశవీధిలో సినిమా యువతకు నచ్చుతుందన్నారు. జిల్లా ప్రజలు సినిమాను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్రయూనిట్ సభ్యులు మనోజ్, మణికంఠ, సర్పంచ్ రాజు పాల్గొన్నారు.

# ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

**చౌటుప్పల్, ఆగస్టు 6 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండలంలో శనివారం ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక టిఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర మున్సిపల్ చాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజులు పాల్గొని నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, నాయకులు కర్నాటి విద్యాసాగర్, నిరంజన్, పెద్దిటి బుచ్చిరెడి ,డ ముప్పిడి శ్రీనివాస్, పర్వతాలు, నర్సింహా, మహష్ తదితరులున్నారు. కాగా ఈ సందర్భంగా పెద్దకొండూరు గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్, బిజెపి నాయకులు టిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జీ కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరారు. అదే విధంగా మున్సిపల్ కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కారయ్రక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు తదితరులున్నారు.

# తప్పిన పెను ప్రమాదం

**గోతుల్లోకి దూసుకెళ్లిన లగ్జరీ బస్సు**

**బీబీనగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త**

హైద్రాబాద్ నుంచి వరంగల్ వెల్తున్న లగ్జరీ బస్సు స్టీరింగ్ లాక్ కావడంతో అదుపు తప్పి లోయల్లోకి దూసుకెళ్లిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వరంగల్-1 డిపోకు చెందిన బస్సు హైద్రాబాద్ నుంచి వరంగల్‌కు 35 మందితో బయలుదేరింది. బీబీనగర్ మండలం ఎయిమ్స్ వద్దకు రాగానే బస్సు స్టీరింగ్ లాక్ కావడంతో ఒక్క సారిగా ఎడమవైపు ఉన్న లోయలోకి బస్సు దూసుకెళ్లింది. డ్రైవర్ రాజన్న చాకచక్యంతో వ్యవహరించడంతో ప్రయాణికులకు పెనుముప్పు తప్పింది. బస్సులో ప్రయాణిస్తున్న 35 మంది ప్రయాణికులకు చిన ్న చితక గాయాలు తప్ప పెద్దగా గాయాలు ఎవ్వరికి గాయాలు కాలేదు. వరంగల్‌లో జరిగే ఎస్ఐ వ్రాత పరీక్ష నిమిత్తం బస్సులో ప్రయాణిస్తున్న ఎక్కువ మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలిపారు. బస్సు ప్రమాదంలో ఎవ్వరికి ఎలాంటి ప్రాణానికి అపాయం లేకపోవడంతో సంతోషం వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**వలిగొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త**

వలిగొండ పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని దుప్పెల్లికి చెందిన మంద నీలమ్మ వసుందర హోటల్ సమీపంలో రోడ్డు దాటుతుండగా టాటా ఎసి వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నీలమ్మ తలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్ల తెలిపారు. మృతురాలి చెల్లెలు కొడుకు మంద ఎల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు పెండ్యాల ప్రభాకర్ తెలిపారు.

# విద్యుదాఘూతంతో రైతు మృతి

**బీబీనగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త**

విద్యుదాఘూతానికి గురై రైతు మృతి చెందిన సంఘటన శనివారం పెద్ద పలుగు తండాలో చోటు చేసుకుంది. తండాకు చెందిన బానోతు రమేష్(27) శనివారం ఉదయం వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి మోటార్ పెడుతున్న సమయంలో విద్యుదాఘూతానికి గురై మృతి చెందాడు. బావి వద్దకు వెళ్లిన భర్త ఇంటికి తిరిగి రాకపోవడంతో మృతురాలి భర్త సంతోష ఫోన్ చేసినా స్పందించకపోవడంతో తన మరిది బానోతు సుమన్‌కు ఫోన్ చేసి విషయం తెలిపింది. వెంటనే అతను బావి వద్ద వెళ్లి చేసే సరికి ట్రాన్స్టర్ వద్ద విద్యుదాఘూతానికి గురై పడిపోయినట్లు గుర్తించారు. ఈ మేరకు మృతురి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# జనగాం వాసి లోడె వెంకటేశంకు డాక్టరేట్

**సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన గీత కార్మిక కుటుంబానికి చెందిన లోడె వెంకటేశంకు సోసల్ వర్క్ విభాగంలో పిహెచ్‌డి పూర్తి చేసుకున్న సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఓయు ప్రొఫెసర్ రామ్ షఫర్డ్ బీనవేణి పర్యవేక్షణలో గృహహింస నిరోధక చట్టం అమలు, హైద్రాబాద్ జిల్లాల్లోని స్వచ్ఛంద సేవా సంస్థల పాత్ర, తెలంగాణ రాష్ట్రం అన్న అంశంపై అతను చేసిన పరిశోధనకు డాక్టరేట్ వచ్చింది.